
ప్రజాశక్తి

మంగళవారం 22 అక్టోబర్ 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





విద్యుత్ భారాలు మోపొద్దు : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్ ఏ గౌస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో ప్రజలపై భారాలు మోపుతున్నయన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టటం అంటే విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టడం లాంటిదేనన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ శ్రీపూజకి వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఎం పట్టణ కమిటీ నాయకులు డి రామ్మూర్తి , ఎస్.కె మున్వర్ సుల్తానా, ఎస్.కె మల్లిక ,ఎం పద్మ ,డి ఎం రాయుడు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

మతవిద్వేషాలు రెచ్చగొడుతోన్న బిజెపి

- ◆మైనార్టీలకు అండగా ఉంటాం..
- ◆బహిరంగ సభలో మూలం రమేష్
- ◆ముగిసిన సిపిఎం నగర మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు

దేశంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్ అన్నారు. సిపిఎం నగర 25వ మహాసభల సందర్భంగా సోమవారం నారావారి సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ప్రజలకు నష్టం కలిగించే విధమైన తీర్మానాలను పార్లమెంట్‌లో చేయడం దుర్మార్గమన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే దిశగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా ఈ మధ్యకాలంలో వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా తీర్మానం చేసేందుకు కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు. దానిని సిపిఎం లౌకిక పార్టీలను కలుపుకొని పోరాటాలు చేస్తుందని, మైనార్టీలకు అండగా నిలుస్తుందన్నారు. జమిలీ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటన చేసిందన్నారు. గతంలో ఈతరహా ఎన్నికలు నిర్వహించిన సమయంలో కొన్ని సంక్షోభాలు ఏర్పడిన సమయంలో తిరిగి ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు.ఆ సమయంలో ప్రజాస్వామ్యం, లౌకికతత్వం కావాలని ప్రజలందరూ తిరుగుబాటు చేశారన్నారు. జమిలీ ఎన్నికలు జరిగితే పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు, కార్పొరేషన్, పంచాయతీలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తుందన్నారు. అదే జరిగితే రాజకీయ సంక్షోభాలు ఏర్పడిన సమయంలో గవర్నర్ పాలన విధిస్తుందన్నారు. ఈ గవర్నర్ కేంద్రంలో అధికారంలోని ప్రభుత్వం చెప్పిన విధంగా పాలన సాగిస్తారన్నారు. జమిలీ ఎన్నికలను రాజకీయ పార్టీలు అన్ని వ్యతిరేకిస్తుంటే టిడిపి నాయకులు మాత్రం బలపరచడం విడ్డూరంగా ఉందన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల జరిగాయని, ఆ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాయన్నారు. ఎన్నికల సమయంలో టిడిపి ప్రభుత్వం చేసిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించిందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తమకు అధికారం కట్టబెడితే దేశం వెలిగిపోయే విధంగా పాలన సాగిస్తామన్నారన్నారు. అయితే అధికారం చేజిక్కించుకున్న తరువాత గుజరాత్‌లో మారణ హోమం సృష్టించిందని, అయోధ్యలో మసీదును కూల్చి వేసి రామాలయం నిర్మాణం కోసం రథయాత్రలు చేపట్టి మతవిద్వేషాలను రెచ్చగొట్టారన్నారు. వంద రోజుల్లో ధరలు అదుపు చేస్తామని, పెట్రోల్, డీజిల్, వంట నూనెల ధరలు పెంచి ఆ మంటల్లో దేశాన్ని వెలిగిస్తున్నారన్నారు. ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్నారన్నారు. పది సంవత్సరాలకు పది కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని, అలా ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడబెరికి నిరుద్యోగ యువత కళ్లల్లో వస్తున్న ఆక్రోశం, ఆక్రందనల నుంచి దేశం వెలిగిపోతుందన్నారు.రాష్ట్రంలో టిడిపి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపలేదని, మహిళల బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేయలేదని, ఉచిత గ్యాస్ అందజేయలేదన్నారు. సూపర్ సిక్స్ ..డూపర్ సిక్స్‌గా మారిపోయిందన్నారు.



నెల్లూరు నగరంలో చేపట్టిన ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎం దేశ వ్యాప్తంగా అఖిల భారత మహాసభలు ఏప్రిల్‌లో తమిళనాడు, మధురైలో జరుగుతాయని తెలిపారు. సంస్థాగతంగా అఖిల భారతస్థాయిలో జరిగే మహాసభలకు సమానంగా కింద స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు మహాసభలు నిర్వహించుకొని అనంతరం ఆ మహాసభలకు సన్నదం కావాలన్న భావనతో డివిజన్ శాఖ మహాసభలు నిర్వహించి నగర మహాసభలు నిర్వహించామన్నారు. ఈ బహిరంగ సభకు కత్తి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాలకు మహాసభలకు హాజరైన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అంతకు ముందు జ్యోతిరావ్‌పూలే విగ్రహం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. బాలాజీ నగర్‌లోని నారావారి సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు.

నగర కార్యదర్శిగా కత్తి శ్రీనివాసులు

సిపిఎం నగర కార్యదర్శిగా తిరిగి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్‌బీ, ఆర్.శ్రీనివాసులు, పి. సూర్యనారాయణ, బి.పి.నరసింహ, అత్తిమూరు శ్రీనివాసులు, కె.పద్మ, మూలం ప్రసాద్, పి.వేణు, ఎన్.వి.సుబ్బమ్మ, కె.వి.రమణారెడ్డి, కె.ఏమేలు, ఎం.చిరంజీవి, ఎస్‌కె రషీద్, కె.చెంగయ్య, అల్లంపాటి శ్రీనివాసులరెడ్డి, ఎస్‌కె జాఫర్ ఆలీ,ఆవుల పెంచలయ్య,షేక్ ఫయాజ్, బి.చంద్రారెడ్డిని ప్రత్యేక ఆహ్వానితులుగా అందరినీ కలుపుకొని మొత్తం 20 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నిక చేసినట్లు తెలిపారు.


కత్తి శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

దేశ ప్రజల రక్షణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, వారి కుటుంబాలకు అందరం అండగా నిలవాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత సంస్మరణ స్థూపం వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పోలీసు లాంఛనాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున చెక్కులు అందించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణలో ఎందరో సైనికులు అసువులు బాస్తున్నారన్నారు. అటువంటి వారి త్యాగనిరతిని గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామనే సందేశాన్ని ఇచ్చేందుకు ఇటువంటి సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పోలీస్ అమరవీరుల సేవలను కొనియాడారు. కలెక్టర్ ఒ. ఆనంద్ పోలీస్ అమరవీరుల కుటుంబాలను ఆదుకునేందుకు, అవసరమైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు సంసిద్ధంగా ఉంటుందన్నారు.చివరగా ఎస్‌పి జి. కష్ణ కాంత్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల నుండి మన ఇంటి సరిహద్దుల వరకు అనునిత్యం కాపాడుతూ తమ ప్రాణాలను సైతం ఒడ్డి జవాన్లు,పోలీసులు పోరాడుత ఎన్నారన్నారు. జిల్లాలో పోలీస్ సంక్షేమం పై ప్రత్యేక దష్టి పెట్టి, ప్రతి శుక్రవారం వారి సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నామన్నారు. జిల్లాలో గత ఏడాది నుంచి ఇప్పటి వరకు అమరులైన 12 మంది పోలీసులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి,నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, ఏఎస్‌పి సిహెచ్.సౌజన్య, శ్రీనివాసరావు ఉన్నారు.


పోలీస్ అమరవీరుల స్థూపానికి నివాళి అర్పిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

పోలీస్ కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట : ఎస్‌పి

కర్తవ్య నిర్వహణలో ప్రమాదాలకు తలవంచలేదు.. ప్రాణాలను లెక్క చేయలేదు... నింగి సైతం నీకు వంగి సలాం చేస్తుంది.. తనలో నిన్ను దాచుకున్నందుకు నేలతల్లి గర్విస్తోంది...విధి నిర్వాహణలో మీ బలిదానాలు వెలకట్టలేనివి... మీ ప్రాణాలు విడిచి శాంతిభద్రతల కోసం సమిధులై... ప్రజల గుండెల్లో ప్రమిదలయ్యారు...మీ త్యాగాలు వెలకట్టలేనివి. ఓ వీర జవాన్లారా మీకు మా నీరాజనాలు...అంటూ ఎస్‌పి పోలీసు అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. సోమవారం పోలీసు అమరవీరుల స్మృతి దినం-2024 సందర్భంగా స్మృతి పెరేడ్ ను పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యతనిస్తామన్నారు. ర్యాలీలో ఎస్‌పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, అడిషనల్ యస్.పి.(ఏఆర్) శ్రీనివాసరావు, ఎస్‌బి డిఎస్‌పి, సబ్ డివిజన్ పోలీసు అధికారులు, ఏఆర్, డిటిసి, హెూంగార్డు యూనిట్ డిఎస్‌పి లు, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, ఏఓ, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఇతర పోలీసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని గుడ్లూరు మండలం మోచర్ల గ్రామానికి చెందిన పోలీస్ అమరవీరుడు లేళ్ల శంకర్ విగ్రహాన్ని పోలీసులు సోమవారం సందర్శించారు. సిఐ మంగారావు, ఎస్ఐ వెంకట్రావు లేళ్ల శంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. లేళ్ల శంకర్ అమరుడని కొనియాడారు.

23న ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 23న ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ నేపథ్యంలో నర్సుల సంక్షేమానికి కృషి చేసే ప్యానల్‌కు ప్రభుత్వ నర్సులు ఓట్లు వేసి గెలిపించాలని ఈ ఎన్నికల్లో పోటీలో నిలిచిన ప్యానల్ అభ్యర్థులు వై.సత్యవతి, ఎన్.వసుంధర, కె.సుమతిలు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ జిల్లా కమిటీ ఈ ఎన్నికల్లో రెండు ప్యానల్స్ పోటీకి నిలిచాయి. డి.వరలక్ష్మి ప్యానల్‌కు ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా డి.వరలక్ష్మి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ నర్సులు ఎటువంటి వత్తిడికి, భయానికి, ప్రలోభాలకు గురికాకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.

వీధి దీపాలకు మరమ్మతులు



ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. సోమవారం మండలంలోని కోవూరు పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లకు మరమ్మతులు చేయించారు. మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మతులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించి చేయించినట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

అనిల్‌రెడ్డికి నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :ఉలవపాడు మండలం బద్దిపూడి సర్పంచి కూనం అనిల్ రెడ్డి ఆదివారం అనారోగ్య కారణంగా మరణించారు. సోమ వారం బద్దిపూడి గ్రామంలోని వారి స్వగృహంలో కూనం అనిల్ రెడ్డి భౌతిక కాయాన్ని ఎంఎల్‌సి తూమాటి మాధవరావు సందర్శించి నివాళి అర్పించారు.


అనిల్‌రెడ్డి భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న 'తూమాటి'

టైర్ల షాపు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని ముస్లిం సోదరుడు షేక్ రఫీ టైర్ల షాపు ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైన సంగతి తెలుసుకొని కందుకూరు నియోజకవర్గ ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. బాధితున్ని పరామర్శించారు. ముస్లిం ఐక్యవేదిక తన పరిధిలో తగిన సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ముస్లిం పెద్దలు షేక్ ఫజుల్లా, మునీర్ బాయ్, ఎస్.ఎం భాష తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధులు, డయల్ యువర్ కమీషనరు కార్యక్రమము ద్వారా 14 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనరు కె. అనూష తెలిపారు. ఏవైనా సవ ఎస్యలు ఉంటే 9177700267నకు ఫోన్‌కు కూడా తెలియ జేయవచ్చున్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్


పాఠశాలలో తనిఖీ చేస్తున్న ఎంఇఒ

పాఠశాలల్లో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి -గూడ్లూరు రూరల్ :గుడ్లూరు ఎంఇఒ ఎం గోవర్ధన్ గుండ్లపాలెంని ప్రభుత్వ పాఠశాలను సోమవారం ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థుల నోటు పుస్తకాలను వర్క్ బుక్స్‌ను పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం పెట్టే శ్రీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. అనంతరం రాళ్లపాడు ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలను ఎంఇఒ పరిశీలించారు. మరుగుదొడ్ల శుభ్రతను పరిశీలించారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలన్ని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారంకలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలను నుండి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడానికి తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎక్కువ శాతం రెవెన్యూ,సర్వే, పంచాయతీ శాఖలకు సంబం ధించిన దరఖాస్తులు వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఒకే అర్జీ పదేపదే నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్ ,జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ .లవన్న జిల్లా పరిషత్ సీఇఓ మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖఅధికారి పి. రామారావు, డిఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని జిల్లా అధికారులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

గిరిజన చిన్నారులకు న్యాయం చేయండి..

కొడవలూరు మండలం, చంద్రశేఖర పురం ప్రాంతంలోని ఈఎంఆర్ఎస్ పాఠశాలలో గిరిజన విద్యార్థులు పలు సమస్యలతో సతమత మౌతున్నారని, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి సమస్యలకు పరిష్కారం చూపించి గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని యానాదుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో యానాదుల సంక్షేమ సంఘం కలెక్టర్ ఆనంద్‌ను కలిసి కొడవలూరు మండలం చంద్ర శేఖర పురంలోని ఈఎంఆర్ఎస్ పాఠశాలకు సంబంధించిన పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్ గదిలో లైట్ లేవు, ఫ్యాన్లు లేవు, మరుగు దొడ్లలో నీరు సైతం రావడం లేదన్నారు. విద్యార్థులకు భోజన వసతి సైతం దారుణంగా ఉందన్నారు. స్పందించిన కలెక్టర్ తాను స్వయంగా ఆ పాఠశాలను సందర్శించి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, నగర అధ్యక్షురాలు కల్లూరు వరలక్ష్మి, రాష్ట్ర నాయకులు తిరువీధి సతీష్ చంద్ర, మహిళా నాయకురాలు మానికల నాగమణి ఉన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు : కమిషనర్

నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. అదనపు కమిషనర్ శర్మద, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కష్ణ కిషోర్, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి నాణ్యతను పరిశీలించాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గానికి సాగు, తాగునీటి సరఫరాకు తలమానికమైన రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి నూటమూడు గ్రామాలకు పైగా మంచినీటి సరఫరా జరుగుతుందని మంచినీటిని శుద్ధి చేయడంలో సరైన మార్గదర్శకాలులేదని, శుద్ధి కార్యక్రమం త్వరితగతిన చేపట్టి గ్రామాలకు సురక్షిత నీటిని అందించి ప్రజల ఆరోగ్య పరిరక్షణ చేయాలని కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ దివి శివరాం సోమవారం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజను కలిసి వివరించారు. ఈమధ్య రాళ్లపాడు ప్రాజెక్టు సందర్శించినప్పుడు ప్రాజెక్టులో నీటిని శుద్ధి ట్యాంకర్ దగ్గర నీటిని, సరఫరా కొళాయి దగ్గర నీటిని సేకరించి టెస్టింగ్‌కు పంపించినట్లు తెలిపారు. తాగునీటికి ఉండాల్సిన క్వాలిటీ లేనందున ఆ ఆ రిపోర్ట్స్‌ను సబ్ కలెక్టర్ కు అందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కూడా నీటి నాణ్యతను పరిశీలించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎఅభివృద్ధి మండలి ఉపాధ్యక్షులు షేక్ రఫీ, ట్రెజరర్ కాకుమాని మాధవరావు, గౌరవ సభ్యులు పోకూరి మాల కొండయ్య,తోకల వెంకటేశ్వర్లు, చింతరబోయిన నరేష్, గాండ్ల హరి ప్రసాదు, షేక్ జిలాని, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ దివి శివరాం

మద్య నిషేధాన్ని అమలు చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి-కందుకూరు : మద్య నిషేధాన్ని అమలు చేయాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. కందుకూరు ప్రజా సంఘాల కార్యాలయంలో సోమవారం ఐద్వా పట్టణ కమిటీ సమావేశం ఎం పద్మ అధ్యక్షతన జరిగింది. .ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారాయని, మద్యం మీద వారి విధానాలు మారలేదన్నారు. సమాజంలో కుటుం బాల్లో సమస్యలకు ప్రధాన కారణం మద్యం అన్నారు. అటువంటి మద్యాన్ని నిషేధించి కుటుంబాలను, సమాజాన్ని బాగుల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు. మద్య పాన నిషేధం కోసం జరిగే ఆందోళనల్లో ప్రజలు, మహిళలు ,మహిళా సంఘాలు, పౌర సంఘాలు భాగస్వామ్యం కావాలన్నారు. ఐద్వా పట్టణ కార్యదర్శి ఎస్.కె మల్లికా మాట్లాడుతూ మద్యం షాపులను నివాస ప్రాంతాల వద్ద ,విద్యాసంస్థల వద్ద ,దేవాలయాల వద్ద పెట్టొదన్నారు. .మద్యపాన నిషేధంపై ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి ధనలక్ష్మి, ఎస్కే షఫీ, సుభాషిణి, పెంచలమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న ఐద్వా నాయకురాలు మున్వర్ సుల్తానా


మాట్లాడుతున్న ఎడిఎ అనసూయ

ఎరువుల డీలర్లకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లతో కందుకూరు సహాయ వ్యవసాయ సహాయకులు డాక్టర్ పి.అనసూయ సోమవారం సమావేశం నిర్వహించారు.ఎరువుల చట్టం 1985 ప్రకారం దిశా నిర్దేశం చేశారు. అనసూయ మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంబమైన నేపథ్యంలో రైతులు వరి,శనగ,పొగాకు, మిరప, జామాయిల్ వేసుకొనేందుకు సిద్ధమవుతున్నారన్నారు. కావున డీలర్లు అందరూ తప్పనిసరిగా ధరల పట్టికలో లభ్యమగు ఎరువులు, నిల్వ ఎరువులు,ధరలు పొందుపరచాలని ఆధార్ కార్డు ద్వారా బయోమెట్రి ఆధారంగా ఎరువులు సరఫరా చేయాలన్నారు. గుడ్లూరు, వలేటివారి పాలెం, లింగసముద్రం మండల వ్యవసాయాధికారులు బి.రవికుమార్, ఎం.హేమంత్ భరత్ కుమార్, టి.అబ్రహం లింకన్ ఐదు మండలాల డీలర్లు పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న మల్లికార్జున రావు

మల్లికార్జునరావుకు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-కందుకూరు

హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని సోమవారం జరిగిన కార్యక్రమంలో జిజిఎస్ వల్లూరి ఫౌండేషన్ వారిచే ఇంటూరి మల్లికార్జునరావుకి బెస్ట్ ఇండియన్ ఆర్టిస్టు అవార్డు ప్రదానం చేశారు. మల్లికార్జునరావు కందుకూరు ప్రాంతంలో రెవెన్యూ శాఖలో పనిచేసి పదవీ విరమణ చేశారు. తర్వాత సినిమా,టి.వి.రంగాలలో పలుపాత్రలలో నటించారు. మాజీ ముఖ్యమంత్రి కె. రోశయ్య పాత్రలో నటించి పేరు ప్రఖ్యాతులు పొందిన సందర్భంగా పై సంస్థ వారు వారికి ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. సినిమా,టి.వి.దర్శకుడు,నటుడు అమతం సీరియల్ ఫేం ఇంటూరి వాసు ఈయన కుమారుడే. మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచార్యులు, మాజీ మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు,వల్లూరి ఫౌండేషన్ యం. డి. డా. శ్రీనివాస రాజు,మా అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు జిల్లాలో విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలకు రేపటి నుండి మూడు,ఐదు సెమిస్టర్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో అవకతవకలు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఎస్ఎఫ్ఐ నగర కమిటీ కార్యదర్శి డి.చరణ్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక బాలాజీ నగర్ రామచంద్ర రెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి.చరణ్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ నెల్లూరు నగర నాయకులు పవన్ విష్ణు యశ్వంత్ ఉన్నారు.

గ్రామాల నుంచే అభివృద్ధి ప్రారంభం



ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని గ్రామాల నుంచే అభివృద్ధి ప్రారంభం అవుతుందని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సీతారాంపురం మండలంలోని గుండుపల్లి, సీతారాంపురం, బసినేనిపల్లి పంచాయతీలలో ఆయన పర్యటించి సిసిరోడ్ల నిర్మాణాల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లవేళలా ప్రజలకు తోడుగా ఉంటూ పని చేస్తానని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసిరోడ్లను నిర్మించి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. సీతారాంపురం మండలంలో కోటి 27 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణాలను చేపడతామని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వైపు నడిచేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రణాళికలు రూపొందించారని వారి సూచనల మేరకు మరెన్నో అభివృద్ధి పథకాలను, కార్యక్రమాలను నియోజకవర్గంలో చేసి వలసలను నివారించి ప్రతి ఒక్కరినీ ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కప్పు ప్రభాకర్ రాజు, మాజీ జెడ్‌పిటిసి కలిచేటి జ్యోతి, సీతారాంపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్యమ్మ, జనసేన నియోజకవర్గం నాయకులు భోగినేని కాశీరావు, ఆలూరి రవీంద్ర, ఎంపిడిఓ భాస్కర్, తహశీల్దార్ కృష్ణారెడ్డి, ఇఒపిఆర్‌డి భార్గవి, ఎపిఒ సుహాసిని, ఎంపిటిసి తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, సర్పంచులు గాజులపల్లి భారతి, ముత్తారు వెంకటసుబ్బయ్య, ఆదయ్య, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

66వ సారి రక్తదానం



ప్రజాశక్తి-కావలి : సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్, రామయపట్నం పోర్టు సాధన సమితి కన్వీనర్ సోమవారం రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదానం చేశారు. ఇది ఆయన 66వ రక్తదానం కావడంతో రెడ్‌క్రాస్ బాధ్యులు, రక్తకేంద్రం సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవి ప్రకాష్ మాట్లాడుతూ కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం ప్రారంభించినప్పటి నుండి మధుబాబు నాయుడు ప్రతీ మూడు నెలలకోసారి రక్తదానం చేస్తూ, తమ రక్తకేంద్రంలో అత్యధిక సార్లు రక్తదానం చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. ఇప్పటికే పలుసార్లు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రాలు పొందారన్నారు. రెడ్‌క్రాస్ యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారాయణరెడ్డి మాట్లాడుతూ అనేక సామాజిక అంశాలపై స్పందిస్తూ, ప్రజల తరపున, రైతుల తరపున పోరాడే మధుబాబు నాయుడు రక్తదాన ఉద్యమంలో యువతకు ఆదర్శప్రాయుడుగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



ప్రజాశక్తి-కావలి : ప్రయాణికులను ఆకర్షించడానికి ఎపిఎస్ ఆర్‌టిసి, కావలి డిపో కొత్త పథకాన్ని సోమవారం డాక్టర్ రామస్వామి హాస్పిటల్ వారి సహకారంతో ప్రారంభించిన నేపథ్యంలో లక్కీ డిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి, వారికి విలువైన బీరువు అందజేశారు. సింగపేట గ్రామానికి చెందిన కడియంపాటి లక్ష్మీ, సాయిపేట గ్రామానికి చెందిన శ్రీనిధి, నత్తువాలు అగ్రహారానికి చెందిన పేరారెడ్డి బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాఘురు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ పథకాన్ని అల్లూరు, కొండాపురం, లింగ సముద్రం రూట్లలోని బస్సులకు పరిమితం చేశామన్నారు. ఆయా రూట్ల ప్రజలు ప్రమాదభరితమైన అక్రమ వాహనాలలో కాక సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆర్‌టిసి బస్సులలో ప్రయాణించాలని, ఆకర్షణీయమైన బహుమతులు పొందాలని కోరారు. ఈ పథకానికి ఆర్థిక సహకారం అందిస్తున్న డాక్టర్ మంచికంటి రామస్వామికి ధన్యవాదాలు తెలిపారు. బస్‌స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఎడిసి పి.మోహన్ రావు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన 46మంది లబ్ధిదారులకు 46 చెక్కులను కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం అందజేశారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.13,07,894 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కావలి నియోజకవర్గానికి సంబంధించి మరో 70మందికి చెక్కులు రావాల్సి ఉందని ఎంఎల్ఎ తెలియజేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థికసాయం అందించి అండగా ఉంటున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు రూ.16.55 లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. బాధితులందరి తరపున ముఖ్యమంత్రికి మంత్రి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షపు నీరు తొలగించండి సారూ..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని బస్టాండ్ సెంటర్లోని ప్రధాన రహదారిలో చిన్నపాటి వర్షం కురిసిన నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతూ, ఆ దారిన పోవాలంటే చాలా ఇబ్బందికరంగా మారిందని, నీటిని తొలగించాలని సారూ అని స్థానికులు వాపోతున్నారు. ఎఎస్‌పేట మండల కేంద్రం కావడంవల్ల, తహశీల్దారు, ఎంపిడిఓ కార్యాలయం, సచివాలయం, కస్తూర్బా గాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్, రాఘూర్ పాఠశాలకు వెళ్లే ప్రధాన మార్గం ఇదే కావడం అదేవిధంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాయబ్ రసూల్ దర్గా ప్రదేశం కాబట్టి, ఈ గ్రామానికి ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు విరివిగా వస్తూ ఉంటారన్నారు. గత మూడు నెలలుగా ఇలా నీరు వచ్చిపడుతున్నా, అధికారులు హడావిడిగా చిన్నచిన్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తూ, కాలయాపన చేస్తూ ఉన్నారన్నారు. రోడ్డు ఆక్రమించిన షాపు యజమానులను ఇటీవల ఆర్అండ్‌బి అధికారులు రోడ్డు సర్వే చేసి, మార్కింగ్ ఇచ్చి వెళ్లిపోయారని తెలియజేశారు. కానీ ఇంతవరకు షాపు యజమానులకు ఎలాంటి నోటీసులు గానీ, తదుపరి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు



ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ భూమి ఆక్రమణ పై సోమవారం తహశీల్దార్ ఎం.సుభద్ర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అర్లపడియ గ్రామంలోని ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారని సమాచారంతో వెంటనే స్పందించిన తహశీల్దార్ ఆర్ఐ సురేంద్ర తమ సిబ్బందితో గ్రామానికి చేరుకొని భూమిని చదును చేస్తుండగా అడ్డుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.


బారికేడ్లు ఏర్పాటు

ప్రజాశక్తి-సంగం మండలం దువ్వూరు వద్ద జాతీయ రహదారిపై ఎస్ఐ రాజేష్ రోడ్డు ప్రమాదాల నివారణకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. బ్లాక్ స్పాట్ కావడంతో రాత్రుళ్లు రోడ్డు ప్రమాదాలు జరగకుండా బారికేడ్‌లకు రేడియం స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలన్నారు. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించి తమ గమ్యస్థానాలకు చేరాలని సూచించారు.

రెండు బైకులు ఢీ

ప్రజాశక్తి-మర్రిపాడు : నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై పడమర వైపు ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒకరు స్కూల్ నుంచి పిల్లలను తీసుకొచ్చేందుకు వెళ్తుండగా మరో వ్యక్తి స్కూల్లో పిల్లలను వదిలి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. యూటర్న్ తీసుకుంటున్న బైక్‌ను మరో బైక్ వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా దిక్కుని నిమిత్తం వెంటనే ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. గాయపడ్డవారు భారత్ పెట్రోల్ బంకు యజమాని మధుబాబు, మరొకరు బెడుసుపల్లి గ్రామానికి పెంచల నరసింహులుగా గుర్తించారు.

సిపిఎం శాఖ మహాసభ



గూడూరు రూరల్ : గూడూరు మండలం నరసాపురం సిపిఎం శాఖ మహాసభ పాలుకుర్తి సైదులు అధ్యక్షతన సోమవారం ఆ గ్రామంలో జరిగింది. శాఖ కార్యదర్శి పూసల పాలయ్య మాట్లాడారు. శ్మశానానికి స్థలకేటాయింపు చాలని, సిసి రోడ్లు నిర్మించాలని, గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, మెడికల్ క్యాంప్‌లు నిర్వహించాలని తదితర తీర్మానాలను ఆమోదించారు. చిన్నలాటపేట శాఖను నర్సాపురం శాఖలో విలీనం చేశారు. అనంతరం నర్సాపురం శాఖ నూతన కార్యదర్శిగా పూసల పాలయ్యను శాఖ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో గూడూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, గూడూరు మండల శాఖ కార్యదర్శి కొట్టే వెంకయ్య పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాలకుర్తి సైదులు, పూసల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టుదలతో పని చేస్తున్నానని రాష్ట్ర దేవదాయ, ధర్మదాయశాఖ మంత్రి, స్థానిక ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నాయకులతో మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వం చేసిందేమి లేదని, మళ్లీ ఆత్మకూరు అభివృద్ధిని పట్టాలెక్కించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు స్థానిక నాయకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నామని పేర్కొన్న మంత్రి, ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలియజేశారు. పట్టణంలో



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఎల్ఇడి లైట్లు, అన్ని వార్డుల్లో సిసిరోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడ్తామన్నారు. రూ.9కోట్లతో తాగునీటి స్కీమ్‌ను పనులు చేపట్టామని, దాంతో ఆత్మకూరు ప్రజల దాహార్తి శాశ్వతంగా తీరనుందని తెలియజేశారు. ఆత్మకూరు సమీపంలోని టిడ్కో ఇళ్లల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. పట్టణంలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, అన్ని వార్డుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని, ఎవరైనా పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చూపితే వెంటనే సస్పెండ్ చేస్తామన్నారు. త్వరలో ఆత్మకూరులో బిసి బాలికల రెసిడెన్షియల్ కళాశాలను, ఆర్అండ్‌బి అతిథి గృహాలను ఆయా శాఖల మంత్రులతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తహశీల్దారు కార్యాలయం కూడా పూర్తికావచ్చిందన్న మంత్రి, త్వరలోనే నూతన షాదీమంజిల్ నిర్మాణానికి చర్యలు చేపడ్తామన్నారు. పట్టణంలోని అన్ని రోడ్లను ఆధునికీకరిస్తామన్నారు. పార్కుల అభివృద్ధి, ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఆత్మకూరు పట్టణంలో చేపట్టనున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక నాయకులందరూ భాగస్వామ్యమై తమవంతు సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, సభ్యత్వ నమోదు పరిశీలకులు కార్తీక్, నాయకులు బొల్లినేని గిరినాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలను నియంత్రించాలి

ప్రజాశక్తి-కావలి : నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని కోరుతూ కావలి రూరల్ మండల సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమవారం కావలి ఆర్.డి.ఒ. సన్ని వంశీకృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి, సామాన్యులు, పేదలు కొని, తిన లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఓ వైపు ఉపాధి పనులు లేక, భవననిర్మాణ పనులు లేక, దానికి తోడు వర్షాల వల్ల పేదలు పస్తులు, అర్ధ పస్తులతో బతుకుతున్నారన్నారు. రేషన్ షాప్‌లో బియ్యం ఒకటే ఇచ్చి, ఇస్తానన్న కందిపప్పు, నూనె, చక్కర కూడా ఇవ్వడం లేదన్నారు. కేరళ ప్రభుత్వం ఇచ్చినట్లు రేషన్ షాపుల్లో 16 రకాలు వస్తువులు ఇవ్వాలని కోరారు. మనప్రాంతంలో బస్తా బియ్యం (25కేజీలు) రూ.1600, కందిపప్పు రూ.190, పెసరపప్పు రూ.140, పామాయిల్ రూ.140, ఎండుమిర్చి రూ.250,



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తెల్లగడ్డలు రూ.450, ఎర్రగడ్డలు రూ.70, టమాటోలు రూ.60, వంకాయలు రూ.80, దానికి తోడు కరెంటు చార్జీలు రాష్ట్ర ప్రజలపై 20వేల కోట్లు రూపాయలు భారం వేస్తున్నారని తెలిపారు. కనుక నిత్యావసర వస్తువుల ధరలు తక్షణం నియంత్రించి, పేద ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.సీతారామయ్య, ఎం.రాధాకృష్ణయ్య, డివైఎఫ్ఐ నాయకులు డి.కమలాకర్, సిఐటియు నాయకులు ఎస్.మధు, ఎం.వి. రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడులో నూతన స్థంభాల ఏర్పాటుకు సంబంధించి మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వరికుంటపాడులో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు డిస్కం ఎఇ కుద్దూస్ భాషా తెలిపారు. రైతులు, ప్రజలు, అధికారులు సహకరించాలన్నారు.



టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-మర్రిపాడు

టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ఎంఎల్ఎ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నారాయణ గెస్ట్‌హౌస్‌లో టిడిపి మండలాధ్యక్షులు అరికట్ల జనార్ధన్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు నిర్వహించిన సమావేశంలో మొదటి దశలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 5 నియోజక వర్గాల్లో ప్రారంభించాలని ముఖ్యమంత్రి సూచించగా, మొదట విడతలో ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మండల వ్యాప్తంగా సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలబెడతామన్నారు. నేటి నుండి గ్రామాల్లో పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిరంతరాయంగా చేస్తామన్నారు. మంత్రిగా ఆనం బాధ్యతలు చేపట్టిన తర్వాత మండలం, సోమశిల హై లెవెల్ కెనాల్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు నారాయణ, భీమవరం మాజీ సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్రామయ్య, చాబోలు సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, మాడుపూరు చంద్రబాబు, ఎస్‌సిసెల్ నాయకులు పాలెం పోలయ్య, కంద్రిక టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, గుర్రం తిరిపాలు, మధుసూదన్ రెడ్డి, కర్యావులు శ్రీనివాసులు, యలగాల వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రస్తుతం తుపాను కారణంగా కొన్ని రోజుల పాటు వర్షాలు కురిసాయని, దాంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని, వైద్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలని అడిషనల్ డిఎంహెచ్ఒ ఖాదర్‌వలీ పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అర్బన్ పిహెచ్‌సి డాక్టర్ అస్మాతో కలసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, టైఫాయిడ్, కామెర్లు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఫీవర్‌సర్వే, లార్వా సర్వే నిర్వహించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగేలా సూచించాలని, క్లోరినేషన్ చేసే విధంగా మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ సుధాకర్, ఎంపిహెచ్ఎస్‌యు పార్వతమ్మ, ఎఎన్ఎంలు, ఆశాలు ఉన్నారు.

ట్రూఅప్ ఛార్జీలను రద్దు చేయాలి

ప్రజాశక్తి-కావలి

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో పెంచుతున్న విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని కోరుతూ సోమవారం కావలి విద్యుత్ ఇఇ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇఇ)కి అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఇప్పటికే గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలు వేసిందని ఆ ఛార్జీలను కట్టలేక పేదలు సతమతం అవుతున్నారన్నారు. ఇప్పుడు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నికలలో తాము అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచమని ప్రజలకు హామీనిచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన సుమారు నాలుగు నెలలకు ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ట్రూఅప్ ఛార్జీలు పెంచబడడం ఇదిచాలా దుర్మార్గమైన విషయమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.8,114 కోట్లు ప్రజలపై భారం పడబోతుందన్నారు. ప్రజలకు మోయలేని భారం అవుతుందని గత వైసిపి ప్రభుత్వం కరెంటు ఛార్జీలు పెంచితే టిడిపి కరెంటు బాదుడే బాదుడని ఆరోజు



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

వ్యతిరేకించిందని, ఈరోజు మరి కరెంటు ఛార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమని ట్రూఅప్ విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రయివేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి 2000 సంవత్సరంలో కరెంటు ఛార్జీలు పెంచినప్పుడు పెరిగిన ఛార్జీలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున పోరాటం చేశారని ఆ విషయాన్ని మరోసారి గుర్తు చేసుకోవాలని ట్రూఅప్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచితే పెద్దఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ నాయకులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, నాయకులు పి.తిరుపాలు, వి.బాబు రావు, పి.అరుణ, లక్ష్మీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాందీ షాపులను నియంత్రించాలి

ప్రజాశక్తి-కావలి

బ్రాందీ షాపులను నియంత్రించాలని, బెల్ట్ షాపులను ఎత్తేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఆర్‌డిఒ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వచ్చిన కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతుందన్నారు. కొత్తగా పెట్టిన షాపులు నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాల ప్రాంతంలో, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా, హాస్టల్స్, దేవాలయాల పక్కన ఏర్పాటు చేసి నడుపుతున్నారని, ఇది అన్యాయమన్నారు. కొత్తగా పెట్టిన మద్యం షాపుల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళలు, దళిత, గిరిజన కాలనీల్లో పండుగ



వినతిపత్రం అందజేస్తున్న ఎస్.మల్లి

వాతావరణం ఉందని చంద్రబాబు మద్యాన్ని ఏరులై పారించడం అన్యాయమన్నారు. ఇష్టం వచ్చినట్లు బ్రాందీ షాపుల వారు, నిబంధనలకు విరుద్ధంగా షాపులను నడిపిస్తున్నారని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏడుకొండలు, సిహెచ్.జనార్ధన్, శ్యామ్సన్, ఎం.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

దుండగుల దాడిలో గాయపడి నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి సీనియర్ నాయకులు దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు, తమ్ముడు దామిశెట్టి మల్లికార్జున్ రావును కావలి పట్టణంలోని వారి నివాసంలో మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సోమవారం పరామర్శించారు. అయనవెంట వైసిపి పట్టణ నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, నాగేశ్వరమ్మ, పేరం వెంకటేశ్వర్లు, బండారు మహేష్ నాయుడు, సుధీర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

బెంగుళూరు వాసులకు ఎన్.కమలాదేవి జ్ఞాపకార్థంగా వారి కుమారులు కోడల్లు ఎన్.గోవింద రాజులు – శ్రీహరిణి, ఎన్.సత్యప్రసాద్ – పద్మ ప్రసాద్ సహకారంతో సంయుక్త సేవా సంస్థ ద్వారా సోమవారం బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడారు.

డిప్యూటీ సిఎం చిత్రపటం అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి జనసేన పార్టీ టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆర్‌డిఒ వంశీకృష్ణను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని అందజేసినట్లు జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య తెలిపారు. జనసైనికులు, వీర మహిళలు ఆర్‌డిఒతో మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గాదంశెట్టి రవి, సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటేశ్వరరావు, వార్డు ఇన్‌ఛార్జులు జానీ, సాజిత్, రమణయ్య, షమ్మీ, జిల్లాని, వీర మహిళలు భవాని, జ్యోతి, జన సైనికులు తోట రాజేష్, తోట సాయి, జిల్లెల్ల కొండయ్య, అలహరి సందీప్, భాస్కర్, వినోద్, కళ్యాణ్, మహేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మణికంఠ, మాధవ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి శ్రీనివాస కల్యాణ మండపంలో సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాషా అధ్యక్షతన పేదలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్స్, డ్రెస్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాధవి మాట్లాడుతూ 2018వ సంవత్సరం నుండి, తమ ట్రస్ట్ కేవలం పేదమహిళలకు జీవనోపాధి కల్పించాలానే ఉద్దేశంతో మనసున్న దాతల సహాయ, సహకారాలతో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. గౌరవ అతిథి, ప్రవాస భారతీయులు (కెనడా) మింది శ్రీనివాస్, విశిష్ట అతిథి, కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి.శ్రీధర్, ఐ కేర్ ఫౌండేషన్, శ్రీనాద్ రెడ్డి హాజరై ప్రసంగించారు. తదుపరి ప్రవాస భారతీయులు, మింది శ్రీనివాస్‌కు చిరుసత్కారం చేసి, ప్రముఖ, కవి చురకశ్రీ, ఉపాధ్యాయులు, హాయ్యుల్ హయ్యుమ్ సన్మానం పత్రం, చదివి, అందజేశారు.

పోలీస్ అమరవీరులకు నివాళులు



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి : పోలీస్ అమరవీరుల త్యాగాలు రక్షణ వ్యవస్థపై ఉదయగిరి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, సీతారామపురం ఎస్ఐ శివకృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐ వెంకట్రావు ఆదేశాల మేరకు ఈ వారోత్సవాల కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఉదయగిరి జెడ్‌పి హై స్కూల్, సీతారామపురం ఎల్‌విఆర్ కళాశాల విద్యార్థులతో బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవ హారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : కళ్ళ ముందు అపాయం ఉన్న కర్తవ్యంతో ముందుకు పోయే వాడే పోలీస్ అని ఎస్ఐ బొజ్జ పేర్కొన్నారు. పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎస్ఆర్‌కె ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులతో ఇబ్రహీంపేట చిన్న బజార్ సెంటర్ నుండి బోగోలు బజార్ సెంటర్ వరకు పోలీసు సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది సాయి, సిబ్బంది, ఎస్ఆర్‌కె విద్యార్థులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సమాజ శ్రేయస్సు కోసం ప్రజల శాంతి భద్రతల కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసు త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ అన్నారు. సోమవారం పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ గంగాధర్‌లు ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద నుండి సోమశిల సెంటర్ మీదుగా బిఎస్ఆర్ సెంటర్, మున్సిపల్ బస్టాండ్ వరకు పోలీసులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సిఐ గంగాధర్, ఎస్ఐలు జిలాని, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్ నుండి కావలి టౌన్, పెండెంసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. డిఎస్‌పి శ్రీధర్ ఆధ్వర్యంలో కావలి రూరల్ సిఐ రాజేశ్వరరావు, కావలి 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఫిరోజ్, 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ కొండవీటి శ్రీనివాసరావు, వారి ఎస్ఐలు, సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడులో స్థానిక ఎస్ఐ రగునాథ్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో ర్యాలీగా బస్టాండ్ సెంటర్ వరకు చేరుకొని మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణయ్య, లోకాసాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నీటి ముంపును నివారించాలి

ప్రజాశక్తి-కావలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

తుపాన్ వల్ల వచ్చిన వర్షాలకు ముసునూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాలకు వరదనీరు చేరడం ప్రహరీ గోడ కొంతభాగం పడిపోవడంపై కావలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వంశీకృష్ణను కలిసి తగుచర్యలు చేపట్టాలని మాజీ ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి వినతిపత్రం అందజేశారు. గిరిజన గురుకుల బాలికల పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్‌డిఒ కార్యాలయంలో వారిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఇటీవలా వచ్చిన వర్షాలకు మందాటి చెరువు నీళ్ల పాఠశాల ఆవరణంలోకి వచ్చి కొంత భాగం గోడ పడిపోయినందున బాలికలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే పాఠశాల దారి కూడా నీటి మయమైందని తెలిపారు. ఆర్.డి.ఒ. వంశీకృష్ణ స్పందించి, త్వరలో పాఠశాలను సందర్శించి తగు చర్యలు తీసుకుంటానన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అనంతసాగరం మండల కేంద్రంలో 28న సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వయంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని సమస్యలను పరిష్కరించనున్నట్లు నాయకులు తెలిపారు. సోమవారం సాయంత్రం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు డిఎస్‌పి, ఆర్‌డిఒ, మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఈ మేరకు తాను స్వయంగా పాల్గొని



క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. తొలుత 28న అనంతసాగరంలో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొంటానన్నారు. అనంతరం ప్రతీ సోమవారం ఒక్కొక్క మండల కేంద్రంలో నిర్వహించే మండలస్థాయి కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు. అధికారులందరూ కూడా పూర్తి సమాచారంతో ఈ కార్యక్రమానికి హాజరు కావాలని మంత్రి ఆదేశించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా అధికారులకు వివరించిన మంత్రి, ఇందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఆదేశించారు. నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, పలు అంశాలపై మంత్రి అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, డి.ఎస్.పి. వేణుగోపాల్, కమిషనర్ గంగా ప్రసాద్, ఆత్మకూరు, సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, నియోజకవర్గంలోని మండలాల సబ్ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు తహశీల్దార్ కార్యాలయాన్ని సోమవారం కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయ సిబ్బందికి, గ్రామ రెవెన్యూ అధికారులకు పిజిఆర్ఎస్ అర్జీలు పరిష్కారంలో, ప్రజల నుండి వచ్చే అనేక సమస్యల పరిష్కారంలో తెలుగు రెవెన్యూ సదస్సులకు ఏ విధంగా పరిష్కారం చూపాలనే అంశంపై చర్చించి పలు సూచనలు చేశారు. ఆఫీసు రెవెన్యూ రికార్డు రూమును, కంప్యూటర్ రూమును పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. తహశీల్దార్ సురేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కళాశాల సిబ్బంది

మౌలిక వసతులు కల్పించాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి : కాలేజీలో మౌలిక వసతులు కల్పించాలని ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు ప్రభుత్వ హైస్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ సిబ్బంది వివనతి పత్రం అందజేశారు. సోమవారం స్థానిక పట్టణంలోని ఎఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఎంఎల్ఎ ప్రిన్సిపల్ అధ్యాపకులు వినతి పాఠశాల మౌలిక వసతులు అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులేషన్ చేయాలని విద్యార్థులకు అదనపు గదులు ఏర్పాటుకు సహకరించాలని ఆయనను కోరారు. స్పందించిన ఎంఎల్ఎ విద్యార్థులకు అవసరమయ్యే ప్రతి సమస్యను వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. త్వరలో ఈ సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, టిడిపి, ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

In The Court of The Senior Civil Judge : Gudur

I.P.No. 44/2022

1. Peyyala Rajamma
2. Mannavaram Dhanakumari - Petitioners

Vs

1. Aruri Hymavathi
and 37 others - Respondents

Notice

To,

R12. Dara Varaprasad, S/o not known, residing at Teachers Colony, Venkatagiri, SPSR Nellore District.

R13. Tandala Suneel Kumar, S/o not known, residing at Tribuvani Centre, Venkatagiri, SPSR Nellore District.

R22. Sivaiah, S/o not known, residing at Boggalamitta, 14th Ward, Venkatagiri, SPSR Nellore District.

R37. Sugunamma, W/o **Papaiah**, residing at Mallammagudi Street, Venkatagiri, SPSR Nellore District.

పై నెంబరు కేసులో పిటిషనరు మీ మీద పై వారి కోర్టులో I.P.No. 44/2022 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తేది: 29-10-2024** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎం.శ్రీనివాసులు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనర్ తరపు న్యాయవాది, గూడూరు.
సెల్: **9441557751**



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కేన్సర్ నివారణపై మండలంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులను, అధికారులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు.నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ చేసే పింక్ బస్సును ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేన్సర్ బాధితులలో చాలావరకు వ్యాధిపై అవగాహన లేక వ్యాధి నిర్ధారణ అయిన తరువాతే డాక్టర్లను సంప్రదిస్తున్నారన్నారు. మెరుగైన వైద్యం అందించే లోపే నష్టం జరిగిపోతుందని తెలిపారు. కేన్సర్ నివారణపై అవగాహన ఉండి ప్రారంభ దశలోనే గుర్తించగలిగితే చాలావరకు వ్యాధిని అరికట్టి మరణాలు లేకుండా చేయొచ్చని వెల్లడించారు. 35 సంవత్సరాలు దాటిన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పనిసరిగా ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు.కేన్సర్ రహిత కోవూరుగా చేయాలనే ఉద్దేశంతో గత నెల పదో తేదీ నుండి ఇందుకూరు పేట మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగిందన్నారు. కేన్సర్ పరీక్షల అనంతరం వ్యాధిగ్రస్తులను గుర్తించి స్థానిక హాస్పిటలలోనే కాక అవసరమైన వారిని తిరుపతి సిమ్స్ హాస్పిటల్ కు తరలించి వైద్యం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపీడీఓ శ్రీహరి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, అర్బన్, రూరల్ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తుల హరికృష్ణ, వింజం మహేష్ నాయుడు, ఉసురుపాటి ప్రసాద్, డాక్టర్లు, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న పోలీసు కుటుంబాలు

పోలీస్ అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-కలువాయి

మండల కేంద్రమైన బస్టాండ్ ఆవరణలో పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని కలువాయి గ్రామానికి చెందిన అమరవీరుడైన అనకర్ల కేశవులు జ్ఞాపకార్థంగా స్థానిక బస్టాండ్‌లో స్థాపించిన అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా అమరవీరుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అనకర్ల కేశవులు కుటుంబ సభ్యులు, మిత్రులు పోలీస్ శాఖ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాపూర్ సిఐ విజయ్ కృష్ణ, మండల విద్యాశాఖ అధికారి జి శేషగిరిరావు, ఎస్ఐ సుమన్, వైద్యులు డాక్టర్ రాజేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ ఆలి, కేశవుల తల్లిదండ్రులు, మండల అధ్యక్షులుపెంచలరావు, నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు కేశవులు స్నేహితుడు సంజీవయ్య తదితరులు పాల్గొని అమరుడైన కేసులు గురించి కొనియాడారు. అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా నివాళులర్పించి విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ర్యాలీ నిర్వహించారు.

యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా..

-రెచ్చిపోతున్న తమ్ముళ్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలుగు తమ్ముళ్లు రెచ్చిపోతున్నారు. మట్టి అక్రమ దోపిడీకి తెరలేపుతున్నారు. అనుమతులు లేకుండా చేపడుతున్న మట్టి తరలింపులకు అడ్డుకట్టవేయాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఈదూరు కేంద్రంగా తెలుగు తమ్ముళ్ల మట్టి అక్రమ దందా యథేచ్ఛగా సాగుతోంది. పది రోజులుగా అక్రమ మట్టి తరలింపుల ప్రక్రియ కొనసాగుతుందని తెలుస్తోంది. మట్టి దోపిడీని అటు రెవెన్యూ, ఇటు పోలీసు యంత్రాంగం కూడా పట్టించుకోవడం లేదు. మట్టి మాఫియాకు టీడీపీకి చెందిన ప్రజా ప్రతినిధులు అండదండలు పుష్కలంగా ఉన్నాయి. సౌత్ అములూరు గ్రామానికి చెందిన టీడీపీ నేత ఒకరు ఈ మట్టి దోపిడీకి పాల్పడుతున్నట్లు సమాచారం. ఈదూరు ప్రాంతం నుంచి నరుకూరు, నెల్లూరు రూరల్ మండల మూడో మైలు, సిరిగార్డెన్స్, నెల్లూరు తదితర ప్రాంతాలకు అక్రమ మట్టిని తరలిస్తున్నట్లు తెలిసింది. ఆరు టిప్పర్లతో ప్రతి రోజుకు 30 ట్రిపులు వరకు మట్టి తరలివెళ్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్కో టిప్పర్ మట్టి రూ. వెయ్యినుంచి 11 వందలకు అమ్ముకొంటున్నట్లు తెలిసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడంతో వ్యవసాయ పొలాలు ప్లాట్లుగా మారుతున్నాయి. వాటిని చదును చేసేందుకు, గుంతలను పూడ్చేందుకు పెద్ద ఎత్తున మట్టి అవసరం కావడంతో మట్టి మాఫియాకు ఏడాది పొడవునా గిరాకీ పెరుగుతూనే ఉంది. ఇదే అదనుగా అక్రమార్కులు మట్టిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. చెరువులు, గుట్టలు, ప్రభుత్వ భూములు, కాలువల కట్టల మట్టిని కొల్లగొడుతున్నారు. సాక్షాత్తు అధికార టీడీపీ నాయకులే మట్టి అక్రమ దందాకు పాల్పడుతుండటంతో మనకెందుకు వచ్చిన గొడవ అనే అభిప్రాయంతో అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాంతో తెలుగు తమ్ముళ్లు మట్టి దోపిడీలో మరింత రెచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని మట్టి అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



మట్టిని తరలిస్తున్న దృశ్యం

ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయండి

ప్రజాశక్తి-కోవూరు

ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ అధికారులు పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజా సమస్యలు ఆలకించారు. వివిధ శాఖలకు సంబంధిన మండల స్థాయి అధికారులు తమ శాఖల పరిధిలో జరిగే కార్యకలాపాలకు సంబంధించి వివరాలను సభలో ప్రస్తావించారు. మినీ అసెంబ్లీ సమావేశాలను తలపించేలా జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలు సంస్థాగత సమస్యలపై స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో గృహ నిర్మాణాలలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమాధానం చెప్పాలని లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి హౌసింగ్ ఏఇ పై ప్రశ్నల వర్షం కురిపించారు. గుంతలమయమై ఉన్న రోడ్ల దుస్థితి, ఆక్రమణలు, అనధికార విద్యుత్ కోతలపై సమాధానం చెప్పాలని సంబంధిత అధికారులను పట్టు పట్టారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జోక్యం చేసుకొని సభ్యులను శాంతింపచేశారు.మండల సాగునీటి రంగ పురోగతి వివరిస్తూ నవంబర్ 1వ తేదీన జరిగే జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం అనంతరం కలెక్టర్ ఆదేశాల తరువాత రైతాంగానికి నీళ్లు విడుదల చేస్తామన్న ఇరిగేషన్ ఎఇ ప్రకటించడంతో సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అవసరమైతే తాను కలెక్టర్ తో మాట్లాడుతానని కోవూరు నియోజకవర్గ పరిధిలోని 12, 500 ఎకరాలకు ముందుగా సాగు నీరు విడుదల చేయాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కీలకమైన రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆరోగ్యం, విద్య, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయం తదితర శాఖలకు చెందిన అధికారులలో చాలా మంది బదిలీలలో భాగంగా కొత్తగా వచ్చి ఉన్నారని స్థానిక పరిస్థితులపై అవగాహన పెంచుకొని స్థానిక నాయకులతో సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రైతులు సబ్సిడీలు, పేదలకు లబ్ధి చేకూర్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు చేరువై వాటి ద్వారా ప్రజలకు మేలు జరిగేలా కృషి చేయండి. మీ కేమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు చేర్చే దిశగా పని విధి నిర్వహణలో మెరుగైన పనితీరు కల్పించాలని కోరారు. రాజకీయాలనేవి ఎన్నికల వరకేనని ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులతో సహకరించాలని వైసిపికి చెందిన ప్రజా ప్రతినిధులకు హితవు పలికారు. మండల పరిషత్ అధ్యక్షురాలు తుమ్మల పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్ ఎంపిపి సాయి లక్ష్మి, జెడ్పిటిసి శ్రీలత, తహశీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య నిర్వహిస్తున్న దృశ్యం

బరి తెగించిన రియల్టర్..!

-ధ్వంసమైన బుడ్డి డ్రెయిన్..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే చెరువులు, కాలువలోని మట్టిని కొందరు అక్రమార్కులు ఎటువంటి అనుమతులు లేకుండానే తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఓ రియలటర్ ఏకంగా సుమారు ఐదు వందలకుపైగా ఎకరాలను ముంపు నుంచి కాపాడే బుడ్డి డ్రెయిన్ కట్ట మట్టిని దర్జాగా తరలించుకున్న ఉదంతమిది. రైతులు తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. మండలంలోని వరిగొండ పంచాయతీ పరిధిలో కాకుపల్లి సమీపంలోని పొలాల ద్వారా ఈ బుడ్డి డ్రెయిన్ వెళ్తోంది. భారీ వర్షాల సమయంలో కాకుపల్లి, తట్టుగుల్లపాలెం, గమళ్లపాలెం తదితర గ్రామాలనే కాకుండా, వాటి పరిధిలోని సుమా 500-600 ఎకరాలను ఈ బుడ్డి డ్రెయిన్ ముంపు భారీ నుంచి కాపాడుతుంది. సుమారు 25 సంవత్సరాల కిందట నిర్మించిన ఈ బుడ్డి డ్రెయిన్ నుంచి వరద నీరు పొర్లిపారకుండా ఇరువైపులా మట్టితో నిలువెత్తు కట్టలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బుడ్డి డ్రెయిన్‌కు ఏర్పాటు చేసిన మట్టి కట్టలను ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారి దర్జాగా తరలించడం గమనార్హం. ఏదో రాత్రి సమయాలలో ఎవరికీ తెలియకుండా మట్టిని తరలించాడనుకుంటే "తప్పులో కాలేసినట్టే". సంబంధిత శాఖల అధికారుల కళ్ల ముందే ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారి దర్జాగా అక్రమ మట్టి తరలిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు అందుకు భిన్నంగా చూసీ చూడనట్లు వ్యవహరించడం మరో విచిత్రం. మట్టి అక్రమ తరలింపుల వ్యవహారంలో రియల్టర్ నుంచి భారీగా ముడుపులు అందబట్టే అధికారులు పట్టించుకోలేదని ప్రచారం జరుగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులలో ఎక్కడపడితే అక్కడ మట్టిని తోడేస్తున్న తీరును చూస్తుంటే భవిష్యత్తులో అటు గ్రామాలకు, ఇటు వరి పొలాలకు వరద ముంపు ప్రమాదం పొంచి ఉందని రైతులు, సంబంధిత గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత శాఖల అధికారులు స్పందించి బుడ్డి డ్రెయిన్ కట్టల మట్టిని అక్రమంగా తరలించిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



బుడ్డీ డ్రెయిన్ కట్టమట్టిని తవ్విన దృశ్యం



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి-వెంకటాచలం:మండలంలోని కాకుటూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని పరిపాలన భవనంలో ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, ఇంటర్-కాలేజియేట్ గేమ్స్ టోర్నమెంట్‌లో మేన్ గేమ్స్ టెన్నిస్ సింగిల్స్,డబుల్స్ కేటగిరీలో రన్నర్లుగా నిలిచిన పి. హేమంజనేయులు (మెరైన్ బయాలజీ విభాగం) ఎ. శ్రీనివాసరావు (కెమిస్ట్రీ విభాగం)లను అభినందించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడల్లో విజయం సాధించడం మాత్రమేకాక, క్రమశిక్షణ, పట్టుదల, టీమ్ వర్క్ వంటి విలువలను నేర్పుతాయని పేర్కొన్నారు.అంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, సమిష్టి విధానాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. రన్నర్‌గా నిలిచిన విద్యార్థులు తమదైన గుర్తింపు సాధించారని ప్రశంసించారు.కార్యక్రమంలో విఎస్‌యుస్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ డాక్టర్ సిహెచ్. వెంకటరయులు, విశ్వవిద్యాలయ పిడి డాక్టర్ పి. ప్రవీణ్ కుమార్ విజేతలకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

లక్ష దీపోత్సవానికి అంకురార్పణ

ప్రజాశక్తి-విడవలూరు :ఏటా కార్తిక మాసంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల సహాయ సహకారాలతో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస లక్ష దీపోత్సవానికి సోమవారం అంకురార్పణ కార్యక్రమం జరిగింది. సోమవారం భూమిపూజ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే, వి.పి.ఆర్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు కంజర్ల భాస్కర్ శర్మ, విజయసారథి, సునీల్ కుమార్, అర్చకులు పవన్‌స్వామితో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గుంజ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నాగేంద్ర కుమార్, తిరుపాల్‌రెడ్డి, రాము, వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చలమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడు కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి మైదానంలో నవంబర్ 8, 9, 10వ తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కమిటీ సభ్యులకు సూచించారు.